క్లుప్తంగా

ఘనంగా గ్యార్మీ ఉత్సవం



మూసాపేట: కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో శుక్రవారం గ్యార్మీ ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పీ నాగిరెడ్డి హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఎం హరిప్రసాద్, ఐలయ్య, జబ్బర్, అక్బర్, వీఎల్ఎన్ రెడ్డి, లక్ష్మి, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మూసాపేట: రాఘవేంద్ర కాలనీ 11 కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఈనెల 11న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ భీమ లింగప్ప శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కూకట్‌పల్లి వై జంక్షన్, చెన్నై సిల్క్స్, డీమార్ట్, వివేకానందనగర్ మెయిన్ రోడ్డు, రాఘవేంద్ర కాలనీ, హబీబ్‌నగర్ హిమామీ అపార్టుమెంట్స్, ఆంజనేయ నగర్, శక్తినగర్, వివేక్‌నగర్, పోలీస్‌స్టేషన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

బీబీఆర్ ఆసుపత్రి అధినేత కేశవరావు మృతి



బాలానగర్: బీబీఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ బీ కేశవ రావు (80) శుక్రవారం ఉదయం 9 గంటలకు మృతి చెందారు. 1986 సంవత్సరంలో బాలానగర్‌లో కార్పొరేట్ స్థాయి దవాఖానను ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి వారికి మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చారు. 20 రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

వాహనాల పార్కింగ్‌కు మార్కింగ్



మార్కింగ్ చేయిస్తున్న మాజీ కౌన్సిలర్, సంక్షేమ సంఘం సభ్యులు

మోతీనగర్: మూసాపేట డివిజన్ అవంతినగర్ తోటలో కొన్నేళ్లుగా పార్కింగ్ సమస్య నెలకొన్నది. దీంతో అంబులెన్స్, ఫైర్, మొబైల్ టీం వాహనాలతో పాటు ఇతర వాహనాల రాకపోకలకు పార్కింగ్ సమస్య తీవ్రంగా తయారైంది. సంక్షేమ సంఘం నాయకుల చొరవతో కాలనీలో ఉన్న ప్రధాన వీధి రోడ్డు మధ్యలో కొంత ఫీల్ లైన్ ఉండేలా మార్కింగ్‌కు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సీహెచ్. సత్యనారాయణ మాట్లాడుతూ.. వాహనాలను క్రమ పద్ధతిలో మార్కింగ్‌కు లోబడి పార్కింగ్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఆర్. సత్యనారాయణ స్వామి, సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



రాజేశ్వరరావుతో వివేకానందనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వంశీరెడ్డి

ఆల్విన్‌కాలనీ: బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ కంటెస్టెడ్ అభ్యర్థి రవికుమార్ యాదవ్, సీనియర్ నాయకులు మాధవరం కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్‌కు చెందిన డాక్టర్ వంశీరెడ్డిని డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా ముఖ్య నాయకులను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వంశీరెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శామ రంగారెడ్డి, నరేశ్, సుభాష్‌చంద్ర, రాఘవేంద్రరావు, మణిభూషణ్ పాల్గొన్నారు.



కబీర్‌నగర్‌లోని శ్రీ శివ రామాంజనేయ ఆలయంలో శ్రీవారు



భరత్‌నగర్‌కాలనీలోని హరిహర క్షేత్రంలో ..



కూకట్‌పల్లిలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ..



శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో..



తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి కుటుంబ సభ్యులు, తదితరులు

వైభవంగా వైకుంఠ ఏకాదశి

ఉత్తర ద్వార దర్శనానికి ఆలయాలకు పోటెత్తిన భక్తులు

కూకట్‌పల్లి నియోజకవర్గవ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు తరలివచ్చి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా సౌకర్యాలు కల్పించారు. పలు ఆలయాల్లో సామూహిక సత్యనారాయణ స్వామి పూజలు నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కుటుంబ సభ్యులు తిరుపతి వేంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

– కూకట్‌పల్లి



కూకట్‌పల్లి పట్టాభి సీతారామ చంద్ర స్వామి ఊరేగింపు..



ప్రశాంత్‌నగర్‌కాలనీ శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో..



భవానీనగర్‌లోని వీరంజనేయ స్వామి ఆలయంలో ..



భక్తులతో రద్దీగా పాండురంగనగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం



శ్రీ వివేకానందనగర్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో..



పూజల్లో బాలానగర్ డివిజన్ కార్పొరేటర్..



హరిహర క్షేత్రంలో పూజల్లో ఆలయ కమిటీ చైర్మన్, స్థానికులు



ఓల్డ్‌బోయిన్‌పల్లి హనుమాన్ టెంపుల్‌లో..



పీఆర్‌నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో..



శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద దర్శనానికి భక్తుల క్యూ

మాదిగ విద్యార్థి యువగర్జన కరప్రతం ఆవిష్కరణ

ఆల్విన్‌కాలనీ: మాదిగ విద్యార్థి, మాదిగ సంఘాల ఐకాసా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో తలపెట్టిన మాదిగ విద్యార్థి యువగర్జన బహిరంగ సభ కరపత్రాన్ని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డా. పిడమర్తి రవి, మాదిగ జాక్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు చిరుమర్తి రాజు పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ, రాజు

విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీలోని ప్రగతి డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పాలు పొంగించి, భోగి మంటలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినులు రంగు, రంగుల ముగ్గులు వేసి కళాశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ఆటలతో కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు మాట్లాడుతూ.. సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

మూసాపేట: కూకట్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సృజనాత్మకత వెలికితీస్తూ రంగు రంగుల ముగ్గులు వేశారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కరుణాకర్, ఉపాధ్యాయులు లక్ష్మయ్య,



జెన్‌నెక్స్ స్కూల్‌లో కరస్పాండెంట్ శ్రీలత, విద్యార్థులు, ఉపాధ్యాయులు

శ్రావణి, పద్మ, శ్రీలత, హిమబిందు, సౌజన్య, కవిత, దీప్తి, శారద పాల్గొన్నారు.

జెన్ నెక్స్ స్కూలులో..

మోతీనగర్: కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ గాయత్రీనగర్ 60 ఫీట్ల రోడ్డులోని జన్‌నెక్స్ పాఠశాల ఆవరణలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో రంగవల్లులు వేసి హరిదాసు కీర్తనలు పాడుతూ గాలిపటాలు ఎగరవేశారు. భోగి మంటలు, పాడి పంటలతో గ్రామీణ వాతావరణాన్ని తలపించింది. అలాగే 60 రకాల స్వీట్లు, పిండి వంటలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో జెన్‌నెక్స్ పాఠశాల డైరెక్టర్ జీ జితేంద్ర, కరస్పాండెంట్ బి. శ్రీలత, డైరెక్టర్ డి. మల్లికార్జున్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులు వేసిన రంగవల్లులు



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు వేసిన ముగ్గులు



వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆల్విన్‌కాలనీ మండల ప్రాథమిక పాఠశాలలో..

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు రఘునాథ్ రెడ్డి, వెంకటేశ్వరరావు బహుమతులు అందజేశారు.



ఆల్విన్‌కాలనీ మండల ప్రాథమిక పాఠశాలలో..

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



ఆక్యుపంచర్ చికిత్స చేస్తున్న వైద్యురాలు



ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని జడ్పీ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఉచిత ఆక్యుపంచర్ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఆక్యుపంచర్‌తో శరీరంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో చేపట్టే ప్రక్రియతో ఎలాంటి ఆరోగ్య లాభాలుంటాయో, అనారోగ్యాన్ని ఎలా నివారించాలో విద్యార్థులకు వివరించారు. బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి అనారోగ్య సమస్యలను కూడా ఆక్యుపంచర్ వైద్య చికిత్సతో నివారించుకోవచ్చన్నారు. సుమారు 60 మందికి ఆక్యుపంచర్ వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా శిబిరం నిర్వహించిన బృందాన్ని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్వప్న, శ్రీలత, మాధవి, అనూష, శాలిని, రుణశ్రీ, క్రిస్టిబెల్, రజనీ, వర్షిత, శశిరేఖ, సుప్రియ, చిద్విలాస్ తదితరులు పాల్గొన్నారు.

రేపు జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ ఐజేయూ టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి సాయిబాబా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని బండారు ఆస్పత్రిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుస్రుత్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఈసీజీ, 2డీ ఈకో, ఆర్‌బీసీ వంటి పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఘనంగా ఉర్సు ఉత్సవాలు

మోతీనగర్: బోరబండ, అల్లాపూర్ సఫ్దార్‌నగర్ కేజీఎన్‌నగర్‌లలో ఖాజా గరీబ్ నవాజ్ రహమతుల్లా అలై 813 ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. స్థానిక నాయకుడు యూత్ వైస్ ప్రెసిడెంట్ నజీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన ఉత్సవాలకు కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ ముఖ్య అతిథిగా హాజరై మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తూము వేణు, ఖలీల్, కరీం, గౌస్, జమీర్, మోయిజుద్దీన్, సుంకన్న, వాజీద్ పాషా, విట్టల్ రెడ్డి, శివ చౌదరి, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్‌లో ముగ్గుల పోటీలు

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట్ జడ్పీ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోటీపడి ముగ్గులు వేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శాలిని ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులతో కలిసి రంగవల్లులను పరిశీలించారు. మొదటి, ద్వితీయ, తృతీయ వారిని ఎంపిక చేశారు. వీరికి జనవరి 26న బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.



హస్మత్‌పేట్ జడ్పీ పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు